సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

జ్యోతినగర్, ఫిబ్రవరి 6: తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీలోని పాత సింధూర ఇంజినీరింగ్ కళాశాల రోడ్డులో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడారు. రాష్ట్రాన్ని సాధించి పెట్టిన కేసీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్‌కు, తెలంగాణ సమాజానికి రేవంత్‌రెడ్డి క్షమాపణలు చెప్పే దాకా వదిలిపెట్టబోమని స్పష్టం చేశారు. ఇక్కడ నాయకులు మూల విజయారెడ్డి, అచ్చెవేణు, గోపు ఐలయ్య యాదవ్, తిరుపతి నాయక్, మెట్టుపల్లి అనిల్ రావు, వీరాలాల్, ఈదునూరి పర్వతాలు, శంకర్, తోకల రమేశ్, బొడ్డుపల్లి శ్రీనివాస్, మెతుకు దేవరాజ్, జడ్సన్ ఉన్నారు.

రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చందర్, బీఆర్ఎస్ శ్రేణులు

బిరుదు రాజమల్లు లేని లోటు తీర్చలేనిది

బిరుదు రాజమల్లు భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యేలు వివేక్, విజయరమణారావు

ఎమ్మెల్సీ తానిపర్తి బానుప్రసాద్‌రావు

సుల్తానాబాద్, ఫిబ్రవరి 6 : నిత్యం ప్రజల కోసం తపించి వారికి అండగా నిలిచిన బిరుదు రాజమల్లు లేని లోటు తీర్చలేదనిదని ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్‌రావు అన్నారు. పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు సోమవారం మృతి చెందగా, మంగళవారం అంత్యక్రియలు నిర్వహించారు. కడసారి చూపు కోసం నియోజవర్గంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఎమ్మెల్సీ తానిపర్తి భానుప్రసాద్‌రావు, ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, చింతకుంట విజయరమణారావు, సజ్జనార్, మాజీ ఎమ్మెల్యే చందుపట్ల రాంరెడ్డి రాజమల్లు భౌతికకాయం వద్ద నివాళులర్పించారు. బడుగు బలహీన వర్గాల కోసం ఆయన చేసిన సేవలను గుర్తు చేశారు. భారీగా జనం తరలి రావడంతో పోలీసులు ట్రాఫిక్‌ను మళ్లించారు. పట్టణంలో అంతిమయాత్ర నిర్వహించగా రాజమల్లు మృతికి సంతాపంగా వ్యాపారులు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. శ్మశాన వాటికలో అంత్యక్రియలు పూర్తి చేశారు. ఎమ్మెల్యే విజయరమణారావు దగ్గరుండి అంత్యక్రియలు పూర్తి చేయించారు.

మహిళల రక్షణ కోసమే భరోసా

- డీసీపీ డాక్టర్ చేతన
- రంగంపల్లిలో భరోసా కేంద్రం ప్రారంభం

పెద్దపల్లి పట్టణంలో భరోసా కేంద్రం ప్రారంభించిన పెద్దపల్లి డీసీపీ డాక్టర్ చేతన

పెద్దపల్లి టౌన్, ఫిబ్రవరి 6 : సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న కష్టాలు, ఇబ్బందులు, ఎన్నో రకాల రుగ్మతలకు శాశ్వత పరిష్కారం, రక్షణ కల్పించడానికే భరోసా కేంద్రం ఏర్పాటు చేసినట్లు పెద్దపల్లి డీసీపీ డాక్టర్ చేతన తెలిపారు. రంగంపల్లి మహిళా భరోసా కేంద్రాన్ని డీసీపీ మంగళవారం ప్రారంభిచారు. ఈ సందరర్భంగా ఆమె మాట్లాడారు. వయసుతో సంబంధం లేకుండా మహిళలకు ఎదురయ్యే ప్రతి సమస్యకు భరోసా కేంద్రంలో సత్వర రక్షణతో పాటు పరిష్కారం, పరిహరం, దొరుకుతుందన్నారు. మహిళలకు ఆరోగ్య పరమైన అవసరాలు ఉంటే అవసరమైన చికిత్స, ప్రత్యేక రక్షణ, అండదండలు కల్పించడమే భరోసా కేంద్రం లక్ష్యమని చెప్పారు. తాను పనిచేసే చోట భరోసాకేంద్రం ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. మహిళలు భరోసా కేంద్రానికి వచ్చి సమస్యలు పరిష్కరించుకోవాలని సూచించారు. మహిళలకు ఎలాంటి సమస్యలున్న భరోసా కేంద్రంలో సంప్రదించి రక్షణ పొందాలని కోరారు. ఇక్కడ పెద్దపల్లి ఏసీపీ ఎడ్ల మహేశ్, గోదావరిఖని ఏసీపీ శ్రీనివాసరావు, సీఐ కృష్ణ, ఎస్ఐలు మల్లేశ్, వినీత, మహిళ సపోర్టు పర్సన్ ఆశ్రిత, లీగల్ సపోర్టు పర్సన్ సుమలత, ఏఎన్ఎం భారతి పాల్గొన్నారు.

మైనార్టీ గురుకులాల్లో ప్రవేశాల గడువుపెంపు

జిల్లా మనార్టీ సంక్షే శాఖ అధికారి ఎండీ మెహరాజ్ మహ్మూద్..

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 6: మైనార్టీ గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలు, కళాశాలల్లో ప్రవేశాల గడువు ఈ నెల 15వరకు పొడిగించినట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి ఎండీ మెహరాజ్ మహ్మద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024-25 కు గాను గురుకుల పాఠశాలలు, కళాశాలల్లో 5వతరగతి, ఇంటర్మీడియట్‌లో ఫస్టియర్ కోసం, 6,7,8 తరగతుల్లో ఖాళీగా ఉన్న మిగిలిన సీట్లకు www.tmreis. telangana. gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు సమయంలో పాస్ పోర్ట్ సైజ్‌ఫోటో, ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికెట్, జనన ధ్రువీకరణ పత్రం, కులం ఆదాయం, నివాసం సర్టిఫికెట్లనత్థ చేయాలని పేర్కొన్నారు. పెద్దపల్లి బాలికల పాఠశాల 7331170848, కళాశాలకోసం 9603 313883, రామగుండం బాలుర పాఠశాల 7331170845, కళాశాల కోసం 9948 978628, మంథని బాలికల పాఠశాల 7995057944 కళాశాల కోసం 7995 057 944ను సంప్రదించాలని సూచించారు.

గ్రామాల అభివృద్ధి ప్రణాళికకు ఆమోదం..!

కమాన్‌పూర్, ఫిబ్రవరి 6: కమాన్‌పూర్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల ప్రజా పరిషత్ పరిధిలో 15వ ఆర్థిక సంఘం ద్వారా అంచనా వ్యయాన్ని రూపొందించారు. అంతకు ముందు పంచాయతీలకు సంబంధించిన నిధుల కేటాయింపు, పనుల వివరాలను కూడా ఆయా గ్రామ సభల్లో ఆమోదింపజేశారు. ఎంపీడీవో అవిజయ్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎంపీపీ రాచకొండ లక్ష్మి, తహసీల్దార్ వంగల మోహన్‌రెడ్డి, ఎంపీవో శేషయ్య సూరి, గ్రామాల ప్రత్యేకాధికారులు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

పుట్టపాక సభలో గ్రామసభ బహిష్కరణ

మంథని రూరల్, ఫిబ్రవరి 6: మండలంలోని పుట్టపాక పంచాయతీ ఆవరణలో మంగళవారం ఆర్డీవో హనుమా నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభను రైతులు బహిష్కరించారు. గ్రామ సమీపం నుంచి వెళ్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవేలో భూములు కోల్పోతున్న రైతులకు పరిహారం ఇచ్చే విషయంలో తమకు న్యాయం జరుగలేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ గ్రామ సభను బహిష్కరించినట్లు ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్, మాజీ సర్పంచ్‌లు రొడ్డ మమత శ్రీనివాస్, అయిలి శ్రీనివాస్ తెలిపారు. కోట్లు విలువ చేసే భూములకు ఎకరాకు రూ. 6లక్షలు మాత్రమే ఇస్తామనడం సమంజసం కాదన్నారు. కొత్త చట్టం ప్రకారం రైతులకు పరిహారం ఇస్తేనే గ్రీన్‌ఫీల్డ్ హైవే నిర్మాణానికి భూములు ఇస్తామని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు పరిహారం ఇస్తామని, రైతుల విజ్ఞప్తిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని ఆర్డీవో తెలిపారు. ఇక్కడ రైతులు మిట్ట రాజు, రొడ్డ రాజయ్య, శీలం ప్రభాకర్, అధికారులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-319433-All

CHANGE OF NAME

★I, CHITTIMALLA RAMADEVI, W/o. Mukka Rajalaxmaiah, R/o. 2-11-1, Market Road, Jammikunta, Karimnagar, TS. Changed My Name as MUKKA RAMADEVI, W/o. Mukka Rajalaxmaiah.
NT-311079

★I, CHITTIMALLA SRIMANNARAYANA, S/o. Venkataiah, R/o. 8-1-105, Gandhichowk, Jammikunta, Karimnagar, TS. Changed My Name as CHITTIMALLA SREEMANNARAYANA, S/o. Venkataiah.
NT-311079

CHANGE OF NAME

★I Narla Harika, W/o. Narla Shankar @ Before Marriage Moota Mounika D/o Moota Bhumaiah, R/o. H.No. 3-191, Jabithapur (Vill), Jagithyal Dist. after marriage changed my name as NARLA HARIKA W/O. NARLA SHANKAR.
NTK-316887

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
FCI శాఖ- 20321,మున్సిపల్ కాంప్లెక్స్, గోదావరిఖని, పెద్దపల్లి-505208

స్వాధీనతా ప్రకటన
రూల్ 8(1) మరియు (2) క్రింద (స్థిరాస్తి కొరకు)

దిగువ సంతకందారు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, FCI శాఖ-20321, గోదావరిఖని అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3 మరియు చట్టంలోని సెక్షన్ 13(2)తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి రుణగ్రహీత మరియు హామీదారుకు 28.11.2023 తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేసి, సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా నోటీసులో తెలిపిన మొత్తం 28.11.2023 నాటికి రూ. 39,49,760/- (ముప్పై తొమ్మిది లక్షల నలభై తొమ్మిది వేల ఏడు వందల అరవై రూపాయలు మాత్రమే) + వడ్డీ & వ్యయాలను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతున్నారు.

రుణగ్రహీత: 1. శ్రీ బుద్దే తిరుపతి, తండ్రి భూమయ్య, ఇ.నం. 16-09-137, కళ్యాణ్ నగర్, గోదావరిఖని-505209. సెల్: 9848772208, 2. శ్రీ బుద్దే భూమయ్య, తండ్రి సాయిలు, ఇ.నం. 17-1-25/1/a, రాజీవ్‌నగర్, గోదావరిఖని. A/c No: 39166183270 T/L, 37174709694 T/L

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం కావడంచేత సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ సంతకందారు దిగువ వివరించబడిన ఆస్తిని 01.02.2024న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత/హామీదారుకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది.

సదరు ఆస్తితో ఏ విధమైన లావాదేవీ నిర్వహించరాదని మరియు సదరు ఆస్తితో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు 28.11.2023 నాటికి రూ. 39,49,760/- (ముప్పై తొమ్మిది లక్షల నలభై తొమ్మిది వేల ఏడు వందల అరవై రూపాయలు మాత్రమే) + ఏవైనా తదుపరిగా చెల్లించిన మొత్తాన్ని తగ్గించుకుని దానిపై వడ్డీ & వ్యయాలను కలిపి సదరు మొత్తం కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, FCI శాఖ-20321, గోదావరిఖని యొక్క చార్జ్‌కు లోబడి ఉంటాయని ప్రత్యేకించి రుణగ్రహీతను/హామీదారును మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకునేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లో నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

స్థిరాస్తి వివరణ

ఆస్తి 1: రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 7463/2012, తేది: 09.11.2012 ప్రకారం శ్రీ బుద్దే తిరుపతి, తండ్రి భూమయ్య పేరున గల రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, సబ్-జిల్లా పెద్దపల్లి పరిధిలో కరీంనగర్ జిల్లా, రామగుండం మండలం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కోడ్ నం. 2007011, జనగాం రెవెన్యూ గ్రామం, శ్రీనివాస టాకీస్ ఇంటర్నల్ రోడ్డు లొకాలిటీ వద్ద గల RCC రూఫ్ 1106 చ.అడుగులు మరియు ACC షీట్స్ రూఫ్ 1015.00 చ.అడుగుల ప్లింత్ ఏరియాతో సహా 408.41 చ.గజాలు లేదా 341.84 చ.మీటర్ల విస్తీర్ణం, మున్సిపల్ ఇ.నం. 16-9-137, 16-9-138 మరియు 16-9-139 కలిగిన, RCC & ACC షీట్స్ రూఫ్ ఇల్లు ఆస్తి యావత్తూ. సరిహద్దులు: ఉత్తరం: పి. శివకుమార్ ఇల్లు ఇ.నం. 16-9-139/1/3 మరియు జి.సుజాత ఇల్లు, దక్షిణం: లక్ష్మణ్ రావు ఇల్లు, తూర్పు: త్రోవ, పశ్చిమం: రోడ్డు.

ఆస్తి 2: రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నం. 970/1995, తేది: 10.04.1995 ప్రకారం శ్రీ బుద్దే భూమయ్య, తండ్రి సాయిలు పేరున గల రిజిస్ట్రేషన్ జిల్లా కరీంనగర్, సబ్-జిల్లా పెద్దపల్లి పరిధిలో కరీంనగర్ జిల్లా, రామగుండం మండలం, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కోడ్ నం. 2007011, జనగాం రెవెన్యూ గ్రామం, రాజీవ్ గాంధీ నగర్ లొకాలిటీ వద్ద గల ACC షీట్స్ రూఫ్ 1296.00 చ.అడుగుల ప్లింత్ ఏరియా గల 392.50 చ.గజాలు లేదా 327.75 చ.మీటర్ల విస్తీర్ణం, సర్వే నం. 599లో మున్సిపల్ ఇ.నం. 17-1-25/1A కలిగిన ACC షీట్స్ రూఫ్ ఇల్లు ఆస్తి యావత్తూ. సరిహద్దులు: ఉత్తరం: గొల్లె రాజయ్య భూమి, దక్షిణం: 15 అడుగుల వెడల్పు త్రోవ, తూర్పు: బి.రాజయ్య భూమి, పశ్చిమం: 20 అడుగుల వెడల్పు రోడ్డు.

ప్రదేశం: గోదావరిఖని
తేది: 01.02.2024
సం/- అధీకృత అధికారి
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

క్షేత్రస్థాయి పర్యటనను వినియోగించుకోవాలి

- ఆయిల్ పామ్ సాగుపై సందేహాలను నివృత్తి చేసుకోవాలి
- కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

క్షేత్రస్థాయి పర్యటనకు వెళ్తున్న బస్సును ప్రారంభిస్తున్న కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్

పెద్దపల్లి కమాన్, ఫిబ్రవరి 6 : లాభదాయక పంటల సాగు వివరాలకు సంబంధించి అన్ని అంశాలను క్షేత్రస్థాయి పర్యటనలో క్షుణ్ణంగా అధ్యయనం చేయాలని కలెక్టర్ ముజామ్మిల్ ఖాన్ రైతులను కోరారు. భద్రాది కొత్తగూడెం జిల్లాలోని ఆయిల్ పామ్ సాగును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వెళ్తున్న 25 మంది రైతుల బృందం వాహనాన్ని కలెక్టరేట్‌లో మంగళవారం జిల్లా పాలనాధికారి ముజామ్మిల్ ఖాన్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులతో తన ఛాంబర్‌లో సమావేశమై కాసేపు ముచ్చటించారు. కేరళ, తమిళనాడు వంటి ఇతర రాష్ట్రాల్లో సైతం వరి సాగు పెరుగుతుందన్నారు. దీంతో మార్కెట్‌లో వరి డిమాండ్ రోజు రోజుకూ తగ్గుతుందని చెప్పారు. ఇప్పటికే గోదాముల్లో ధాన్యం నిల్వలు పెరిగిపోతున్నాయన్నారు. రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా ఆలోచించాలని సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగు దిశగా రైతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని చెప్పారు. ఆయిల్ పామ్ సాగును వరికి ప్రత్యామ్నాయంగా ప్రోత్సహిస్తున్నామని, ఆయిల్ పామ్ సాగు లాభాలపై వ్యవసాయ విస్తరణ అధికారులు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. అదే సమయంలో రైతులకు నమ్మకం కల్పించేందుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆయిల్ పామ్ సాగు చేసే రైతులతో నేరుగా మాట్లాడేందుకు కొంత మందిని ఎంపిక చేసి క్షేత్రస్థాయి పర్యటనకు తీసుకెళ్తున్నామని వివరించారు. పర్యటనలో తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. అక్కడ అన్ని అంశాలను పరిశీలించాలని, పర్యటన ముగిసిన తర్వాత జిల్లాలో సైతం ఆయిల్ పామ్ సాగు పెరిగేలా మిగతా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అంతకు ముందు సమీకృత కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన మ్యూజియం, భూ సమస్యల సహాయ కేంద్రాన్ని కలెక్టర్ రైతులతో కలిసి సందర్శించారు. సమావేశంలో జిల్లా వ్యవసాయశాఖ అధికారి ఆదిరెడ్డి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జగన్‌మోహన్‌రెడ్డి, నాబార్డు ఏజీఎం జయప్రకాశ్, సంబంధిత అధికారులు, రైతులు పాల్గొన్నారు.

రక్షణ చర్యలపై సమీక్ష

గోదావరిఖని, ఫిబ్రవరి 6: సింగరేణి ఆర్జీ-1 ఏరియాలో రక్షణ చర్యలపై జీఎం సేఫ్టీ గురువయ్య సమీక్ష సమావేశం నిర్వహించారు. గనుల్లో రక్షణ చర్యలు, ఎలక్ట్రికల్ ప్రమాదాలు జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష జరిపారు. బొగ్గు ఉత్పత్తి అయిన దగ్గర నుంచి రవాణా అయ్యే దాకా ప్రతి చోటా రక్షణ సూత్రాలు పాటించాలని సూచించారు. ఓసీపీ, భూగర్భ గనుల్లో ప్రమాదాల నివారణకు చేపట్టాల్సిన రక్షణ చర్యలపై చర్చించారు. ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో జీఎం సేఫ్టీ కేహెచ్ గుప్తా, ఎస్‌వోటు జీఎం రామ్మోహన్, ఇంజినీర్ రామ్మూర్తి, ఏజీఎం లక్ష్మీనారాయణ, పీవో చంద్రశేఖర్, ఏజెంట్ చిలక శ్రీనివాస్, సైదులు, ఎస్‌వీ రావు, డీజీఎం సివిల్ నాగేశ్వర రావు, మదన్‌మోహన్, నెహ్రూ రమేశ్ కుమార్, తిరుపతి, రాందాస్, ఎస్ఈ దాసరి శ్రీనివాస్ తదితరులున్నారు.

ఓసీపీ బ్లాస్టింగ్‌లపై విచారణ

కోల్‌సిటీ, ఫిబ్రవరి 6: సింగరేణి రామగుండం-1 డివిజన్ ఓసీపీ-5, ఆర్జీ-2 పరిధిలోని ఓసీపీ-3 గనుల్లో భారీ పేలుళ్ల వల్ల సమీప ప్రాంతాల నివాస గృహాలు దెబ్బతినడంతో పాటు కాలుష్యంతో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారని కేంద్రం ప్రభుత్వం, డీజీఎంఎస్‌కు ఫిర్యాదు చేసినట్లు ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షుడు మద్దెల దినేశ్ తెలిపారు. ఈనెల 8న ఉదయం 11 గంటలకు ఓసీపీ-3లో విచారణకు ఉంటుందని తెలిపారు.

12న మాత్రల పంపిణీ

ధర్మారం, ఫిబ్రవరి 6: ఈనెల 12 న జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా చేపట్టనున్న మాత్రల పంపిణీ కార్యక్రమాన్ని వైద్య సిబ్బంది విజయవంతం చేయాలని ఎంపీపీ ముత్యాల కరుణశ్రీ కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో వైద్య సిబ్బందితో సమావేశమయ్యారు. ఎంపీడీవో జయశీల, వైద్యులు సుస్మిత, గౌతమ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

'దళిత బంధు' కొనసాగించాలి

మంథని, ఫిబ్రవరి 6: గత ప్రభుత్వం అమలు చేసిన దళి బంధు పథకాన్ని యథావిధంగా కొనసాగించాలని లబ్ధిదారులు కోరారు. మంథనిలో మంగళవారం వారు మాట్లాడారు. దళిత బంధు పథకం గతంలో కొంతమందిని ఎంపిక చేశారని, ఎన్నికల కోడ్‌తో నిలిపివేశారని తెలిపారు. కార్యక్రమంలో దళిత బంధు సాధన కమిటీ మంథని డివిజన్ అధ్యక్షుడు ఉట్ల శ్రీనివాస్, నాయకులు పొనగంటి రాజనర్సు, గద్దల శంకర్, కాదాసి తిరుపతి, పుల్లూరు తిరుపతి, రాజబాబు, గడిపల్లి శ్రీనివాస్, దాసరి రామస్వామి, ఎరుకల శేఖర్, శ్రావణ్ పాల్గొన్నారు.

మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం

గోదావరిఖని, ఫిబ్రవరి 6: సింగరేణి ఆర్జీ-1 ఏరియా జీడీకే-1,3వ గనిలో మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం నిర్వహించారు. ఆర్జీ-1 జీఎం చింతల శ్రీనివాస్ ప్రారంభించారు. జీఎం మాట్లాడుతూ సింగరేణి సీఎండీ ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని గనులపై మల్టీ డిపార్ట్‌మెంటల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆర్జీ-1 సంస్థ పురోభివృద్ధికి సాధించాల్సిన అంశాలను వివరించారు.

ట్యాంక్ ఎక్కి నిరసన

రామగిరి, ఫిబ్రవరి 6 : రత్నాపూర్ పరిధి రాంనగర్‌కు చెందిన నాగవెళ్లి రాజేశంచారి కుటుంబ కలహాలతో మంగళవారం గ్రామ శివారులోని వాటర్ ట్యాంక్ ఎక్కి ఆత్మహత్య చేసుకుంటానని కుటుంబ సభ్యులను బెదిరించాడు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి వెళ్లి రాజేశంకు సర్ది చెప్పి కిందికి తీసుకువచ్చారు. గతంలో కూడా తమను పలుమార్లు ఇలాగే బెదిరించాడని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు.

వెంచర్‌లో ప్రభుత్వ భూమి ఉందనేది అవాస్తవం

- ఓ పత్రికలో వచ్చిన కథనం నిరాధారమైనది
- భూమి కొనుగోలు చేసిన వ్యాపారుల స్పష్టీకరణ

మాట్లాడుతున్న వెంచర్ వ్యాపారులు

ధర్మారం, ఫిబ్రవరి 6: తాము ధర్మారం మండల కేంద్రంలో కొనుగోలు చేసిన పట్టా భూమిలో ఎలాంటి ప్రభుత్వ భూమి లేదని ప్రకృతి రియల్ ఎస్టేట్ అండ్ డెవలపర్స్ వ్యాపారులు స్పష్టం చేశారు. మండల కేంద్రంలో వారి వెంచర్‌లో వ్యాపారులు చీటీ రామారావు, కే రామకృష్ణ, వై వీరేశం, జే రాజగోపాల్ రావు, ఎం మల్లారెడ్డి మంగళవారం మాట్లాడారు. తాము ఐదుగురు వ్యక్తులం కలిసి మండల కేంద్రంలోని 235 సర్వేనంబర్ లోని 6.09 ఎకరాల పట్టా భూమిని 8 మంది పట్టాదారుల నుంచి 3 ఫిబ్రవరి,2022లో కొనుగోలు చేశామని, తమ సంస్థ పేరిట రిజిస్ట్రేషన్ కూడా చేయించామని వెల్లడించారు. ఆ భూమిని హైదరాబాద్ డీటీసీపీ టౌన్ ప్లానింగ్ శాఖ ద్వారా 3 ఏప్రిల్ 2023 ఏప్రిల్ లో ఆమోదం పొందినట్లు వివరించారు. ఆ శాఖ నుంచి ఆమోదం వచ్చిన తర్వాతే నిబంధనల ప్రకారం రోడ్లు ఏర్పాటు చేసి ప్లాట్లుగా విభజించి విక్రయాలు చేపట్టామని స్పష్టం చేశారు. ఈ వెంచర్ కు అనుబంధంగా పార్కు కోసం 25 గుంటలు, మొత్తం భూమిలో 15శాతం ప్రకారం 24 గుంటల భూమిని స్థానిక పంచాయతీ పేరిట మార్టిగేజ్ చేశామని వివరించారు. తమ వెంచర్ లో 39 గంటల ప్రభుత్వ భూమి ఉందని ఓ పత్రిక(నమస్తే తెలంగాణ కాదు)లో వచ్చిన వార్త పూర్తి నిరాధారమని పేర్కొన్నారు. రెవెన్యూ అధికారులు నిర్వహించే ఎలాంటి విచారణకైనా తాము సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. తమ వ్యాపారానికి నష్టం కలిగించే వార్తను ప్రచురించిన పత్రికపై పరువు నష్టం దావా వేస్తామని వెల్లడించారు. నిరాధారమైన వార్త రాసిన పాత్రికేయుడిపై పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాలి

ఓదెల, ఫిబ్రవరి 6: గ్రామాల్లో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి కోరారు. ఓదెల మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం పంచాయతీ ప్రత్యేక అధికారులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పారిశుధ్యం, తాగునీరు, ప్రజల అవసరాలు తీర్చేలా చూడాలన్నారు. వేసవిలో తాగునీటి ఇబ్బందు లు రాకుండా ముందస్తుగా ప్రణాళికలు రూపొందించాలన్నారు. ఎంపీపీ కునారపు రేణుకాదేవి, ఎంపీడీవో సత్తయ్య, ఎంపీఓ అబ్దుల్ వాజిద్, తహసీల్దార్ యాకన్న, పీఆర్ఏఈ జిన్నా సమ్మిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అంతర్గాం, ఫిబ్రవరి 6: ఈ నెల 7 నుంచి 15 వరకు నిర్వహించే ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంపై మంగళవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ ప్రత్యేకఅధికారులు, కార్యదర్శులకు సమన్వయ సమావేశం నిర్వహించారు. ఎంపీపీ మట్టలక్ష్మీ, ఎంపీటీసీలు మస్కం శ్రీనివాస్, శరణ్య, కొక్కెర రమేశ్, తహశీల్దార్ పీ రామ్మోహన్‌రావు, డీఎల్‌పీయూ వేణుగోపాల్, ఎంపీడీవో యాదగిరి, ఎంపీవో, జీపీ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

ధర్మారం, ఫిబ్రవరి 6: పంచాయతీల్లో నిర్వహించనున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎంపీడీవో జయశీల కార్యదర్శులకు సూచించారు. మంగళవారం స్థానిక మండల పరిషత్‌లో జీపీల ప్రత్యేక అధికారులు, కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. పనుల నిర్వహణపై దిశానిర్దేశం చేశా రు. సమావేశంలో ప్రత్యేక అధికారులు రజి త, శంకరయ్య,రాజ్ కుమార్, రాజశేఖర్, పూ ర్ణిమ, అజయ్ కుమార్, కిశోర్, డీటీ మల్లారెడ్డి పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్, ఫిబ్రవరి 6: పెద్దపల్లి మండల పరిషత్ కార్యాలయంలో మండలం లోని అన్ని పంచాయతీల కార్యదర్శులు, ప్రత్యేకాధికారులకు మంగళవారం శిక్షణ